# ఎక్సలెన్స్ ఇన్ సోషల్ డెవలప్మెంట్

పరిపాలనా వికేంద్రీకరణ, పాలనలో అవినీతి నిర్మూలన, ఎన్నికల సంస్కరణలు, పౌరహక్కులపై ప్రజల్లో అవగాహన కోసం ఉద్యమిస్తున్న స్వచ్ఛంద సంస్థ ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్. పాలనలో లోపాలు ఎత్తిచూపుతూ అవినీతి లేని పరిపాలన కోసం ప్రజలను చైతన్యవంతం చేసే సదాశయంతో 2004 లో ఈ సంస్థ ఏర్పాటైంది. దీన్ని నడిపించేది రిటైర్డ్ న్యాయమూర్తులు, ఐఎఎస్, ఐపీఎస్ అధికారులు.

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్కు ఇటీవల జరిగిన ఎన్నికల వెనుక ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఎంతో కృషి ఉంది. ఎన్నికలు నిర్వహించేందుకు జాప్యం చేస్తున్న ప్రభుత్వంపై న్యాయపోరాటం చేసి విజయం సాధించింది. ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ను స్ఫూర్తిగా తీసుకొని అనేక సంస్థలు సమాచార హక్కు చట్టం ద్వారా పాలనలో చోటుచేసుకుంటున్న అవినీతిని బట్టబయలు చేశాయి.

అన్ని స్థాయిలో సుపరిపాలన ఉండాలని కాంక్షిస్తున్న ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్కు అనేక లక్ష్యాలున్నాయి. అందరికి నాణ్యమైన విద్య, ఆరోగ్య సేవలు అందించే విషయంలో ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకోకుండా చూడటం, సమాజానికి జవాబుదారీగా ఉండేలా పోలీసు వ్యవస్థను నెలకొల్పడం, అవినీతి చర్యలకు పాల్పడకుండా పౌరులను నిరోధించడం, పరిపాలనలో పారదర్శకత కోసం వ్యవస్థాగతమైన చర్యలు చేపట్టడం ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ లక్ష్యాల్లో కొన్ని.

సామాజిక అభివృద్ధిలో కేటగిరీలో ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సాక్షి ఎక్సలెన్స్ అవార్డు అందుకుంటోంది.